మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో అంకిత్

మేడారం భక్తులకు అందుబాటులో వైద్యసేవలు

వైద్యశాలను ప్రారంభించిన ఐటీడీఏ పీవో అంకిత్

తాడ్వాయి, జనవరి 14 : మేడారం భక్తులకు ఆదివారం నుంచి వైద్యసేవలు అందు బాటులోకి వచ్చాయి. వైద్యశాఖ ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్యశాలను డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్యతో కలిసి ఐటీడీఏ పీవో అంకిత్ ప్రారంభించారు. మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతరను పురస్కరించుకుని వచ్చే భక్తులకు పారా మెడికల్ సిబ్బంది, అంబులెన్స్, పడకల ఏర్పాటు తదితర అంశాలపై డీఎంహెచ్‌వోతో చర్చించారు. పీవో మాట్లాడుతూ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని సూచించారు. అన్ని రకాల మందులు నిల్వ ఉండేలా చూసుకోవాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో పత్రాసీఐ శంకర్‌తోపాటు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటున్నందున సిబ్బందిని పెంచాలని, గద్దెల వద్దకు ప్రైవేట్ వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర వాహనాలను మాత్రమే అనుమతించాలని సూచించారు. తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు, గ్రామీణ నీటి సరఫరా తదితర అంశాలను ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ మధుకర్‌తో చర్చించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. మంజూరైన పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఈ నెలాఖరు వరకు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం : మంత్రి శ్రీధర్‌బాబు

విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి

కాటారం, జనవరి 14 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని ఆయన సొంత గ్రామమైన ధన్వాడలో భోగి పండుగ సందర్భంగా దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేసి పథకాలను వర్తింపచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి టీఆర్‌టీఎఫ్ నూతన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేశ్, ఎంపీటీసీ బోడ మమత నరేశ్, కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, వంశవర్ధన్ రావు, నరేశ్, మహేశ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు అనిల్, పరంసింగ్, రమేశ్, జైపాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

సైన్స్ ఫెస్టివల్‌కు కాటారం విద్యార్థి ఎంపిక

ఈ నెల 17 నుంచి 20 వరకు హర్యానాలోని ఫరీదాబాద్‌లో జరిగే ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు కాటారం ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్ ఎంపికయ్యాడు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఈ ప్రాంతానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రోత్సహించిన స్కూల్ చైర్మన్ కరుణాకర్ రావు, జిల్లా సైన్స్ అధికారి బీ స్వామి, గైడ్ టీచర్లు మడక మధు, ప్రభాకర్ రెడ్డి, బీఏ రావు, విద్యార్థి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఆ ఫెస్టివల్‌కు జాతీయ, అంతర్జాతీయ ఇన్నోవేటర్లు, శాస్త్రవేత్తలు హాజరవుతారని, విద్యార్థులు పరిశోధన నైపుణ్యం పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, గైడ్ టీచర్ మధుపేర్కొన్నారు. విద్యార్థి తండ్రి అమీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు

మహదేవపూర్/రేగొండ/మొగుళ్లపల్లి, జనవరి 14 : పలు మండలాలకు చెందిన ఎస్సైల ను బదిలీ చేసి, ఆయా స్థానాల్లో కొత్త వారిని నియమించడంతో వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా మహదేవపూర్ ఎస్సైగా కాటారంలో పనిచేసిన కొట్టె ప్రసాద్ విధుల్లో చేరారు. అనంతరం సీఐ కిరణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకం గా కలిశారు. కాగా, ఇక్కడ పనిచేసిన రాజ్‌కుమార్‌ను భూపాలపల్లి వీఆర్‌కు అటాచ్ చేశా రు. అలాగే రేగొండ ఎస్సైగా భూపాలపల్లి పీసీఆర్‌లో పనిచేస్తున్న ఎన్ రవికుమార్‌ను నియమించగా, ఆయన విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన శ్రీకాంత్‌రెడ్డి బదిలీపై ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. మొగుళ్లపల్లి ఎస్సైగా తీగల మాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన జాడి శ్రీధర్ భూపాలపల్లి వీఆర్‌కు బదిలీ అయ్యారు.

వాజేడులో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

వాజేడు, జనవరి 14 : కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ఆదివారం మండలంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచారం చేపట్టారు. గుమ్మడిదొడ్డి, దూలపురం, మొరుమురుకాలనీ తదితర గ్రామాల్లో ఆదివారం వైద్యాధికారి జ్ఞానస, ఎస్‌బీఐ మేనేజర్ మోహన్‌నాయక్, వైద్యశాఖ అధికారులతో కలిసి పోస్టర్లు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్‌బీఐ సిబ్బంది ఆదినారాయణ, హెల్త్ సూపర్‌వైజర్లు, కోటిరెడ్డి, వెంకటరమణ, ఎంఎల్‌హెచ్‌పీ ప్రవంతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

కావలెను

★ రామప్ప జూనియర్ కళాశాల వంటశాలలో పని చేయుటకు భార్య భర్తలు లేదా స్త్రీ (4), పురుషులు (4) కావలెను. ఆకర్షణీయమైన జీతం+వసతి మరియు భోజనం. వెంటనే సంప్రదించవలసిన సెల్ నెం.: 9985299479.
NTW-13590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

వ్యసనాలకు దూరంగా ఉండాలి

వాజేడు, జనవరి 14 : యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని పేరూరు ఎస్సై గోర్ల రమేశ్ సూచించారు. మండలంలోని పేరూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అయ్యవారిపేటలో ఆదివారం సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఎస్సై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బెస్ట్ సోషల్ మీడియా ఇన్‌చార్జి అవార్డు అందజేత

మంగపేట, జనవరి 14 : మానవ సేవ యూత్ నిర్వహించిన కాంటెస్ట్‌లో మంగపేట మండల బెస్ట్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ఎన్నికైన బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరికి ఆదివారం ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనర్సింహరావు చేతులమీదుగా అవార్డు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కోసం పనిచేసే శ్రీహరి బెస్ట్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ఎంపికవడం అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ కునూరు అశోక్, మండలంలోని ఆయా గ్రామాల సోషల్ మీడియా ఇన్‌చార్జిలు బీస్ సాంబయ్య, కిశోర్, రమేశ్, ముప్పారపు సందీప్, సతీశ్, పాల్గొన్నారు.

అవార్డు అందజేస్తున్న లక్ష్మీనర్సింహరావు

ఉత్సాహంగా భోగి సంబురాలు

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా వేడుకలు
- ఇళ్ల ముందు అలరించిన ముత్యాల ముగ్గులు
- గాలి పటాలు ఎగురవేసిన చిన్నారులు

వెంకటాపురం(నూగూరు): భోగిమంటలు వేస్తున్న గ్రామస్తులు

కృష్ణకాలనీ : భోగిమంట వేస్తున్న భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిశ్‌రెడ్డి

టేకుమట్ల : బూర్నపల్లిలో బహుమతి అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

కృష్ణకాలనీ/మహదేవపూర్/మహాముత్తారం /కాటారం / మొగుళ్లపల్లి / వెంకటాపురం (నూగూరు)/ ములుగు రూరల్, జనవరి 14 : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ప్రజలు ఆదివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు గ్రామాలకు చేరుకున్నారు. ప్రజలు వేకువజామున లేచి భోగి మంటలు వేసుకొని ఆడిపాడారు. ఇంటి ముందు మహిళలు, చిన్నారులు తీరొక్క రంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నారులు గాలిపటాలను ఎగురవేశారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీలో భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. జాగృతి స్థానిక నాయకులతో కలిసి భోగి మంట లు ఏర్పాటు చేయగా కాలనీ ప్రజలు, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాటలు, నృత్యాలతో భోగి మంట చుట్టూ తిరిగారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ మాడ కమలా లక్ష్మారెడ్డి, జాగృతి నాయకులు సందీప్‌గౌడ్, ప్రశాంత్, వంశీ, శ్రీనాథ్, ఆదిత్య, కాలనీ పెద్దలు మోహన్‌రెడ్డి, జగన్, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు కాళేశ్వరం, బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్, అంబట్‌పల్లి, పెద్దంపేట, రాపల్లి కోట, ఎల్కేశ్వరం, బెగ్లూర్, ఎన్కపల్లి, కుదురుపల్లి, ఎడపల్లి గ్రామాల్లో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అలాగే మహాముత్తారం మండల వ్యాప్తంగా భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. టేకుమట్ల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బూర్నపల్లిలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి హాజరై గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల మొగిలి గౌడ్, నేరెళ్ల రామకృష్ణగౌడ్, రేణుకుంట్ల సంతోష్, సర్వేశం, సరోత్తంరెడ్డి, రఘు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. కాటారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో భోగి వేడుకలు నిర్వహించారు. చేదు జ్ఞాపకాలను వదిలి నూతనోత్తేజం, వినూత్న ఆలోచనలతో ప్రజలు ముందుకెళ్లాలని పాత వస్తువులను భోగిమంటల్లో వేస్తారని వేద పండితులు కృష్ణమోహన్, గణేశ్, ప్రవీణ్, రామ్మూర్తి, లక్ష్మీకాంత్ తెలిపారు. అలాగే మొగుళ్లపల్లి మండలంలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. వెంకటాపురం నూగూరు మండలంలోని గ్రామాల్లోని ప్రజలు ఆదివారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ కూడళ్ల వద్ద భోగి మంటలు వేశారు. పలు ఆలయాల్లో పూజలు చేశారు. వీఆర్‌కే పురం సర్పంచ్ పూనెం శ్రీదేవి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి డర్రా దామోదర్, వివేక్, రవి పాల్గొన్నారు. అలాగే ములుగు పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాసిందేవిపేటలో యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వ హించారు. మొదటి బహుమతి కస్తూరి అనూ ష, రెండో బహుమతి ఎడ్ల అఖిల, మూడో బ హుమతి గుంజె శ్రుతికి గెలుచుకోగా, సర్పంచ్ అహ్మద్‌పాషా బహుమతులను ప్రదానం చేశారు.

కొడవటంచ ఆలయంలో ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

రేగొండ, జనవరి 14 : ప్రవిత్ర పూణ్యక్షేత్రమైన మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం భోగి పండుగను ఆదివారం నిర్వహించగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కాగా, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాదాటి అనిత, ఈవో శ్రీనివాస్, ధర్మకర్తలు మాదాటి కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాయినేని సంపత్ రావు, ఇప్పకాయల నర్సయ్య, గుంటోజు కిష్టయ్య, మ్యాకల భిక్షపతి, పున్నం రవి, కోలెపాక సాంబయ్య పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

అంగరంగ వైభవంగా గోదా కల్యాణం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు



భూపాలపల్లి రూరల్ : దేవతా మూర్తులకు సమర్పించే పూల మాలలతో నృత్యం చేస్తున్న గండ్ర దంపతులు

మహదేవపూర్ : కాళేశ్వరంలో గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భూపాలపల్లి రూరల్/మహదేవపూర్ (కాళేశ్వరం) /కాటారం/గణపురం/ఏటూరునాగారం/ ములుగు రూరల్ /మంగపేట , జనవరి 14 : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని పలు ఆలయాల్లో ఆదివారం గోదాదేవి రంగనాథుల కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భూపాలపల్లిలోని మంజూనగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తులను ఊరేగించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో జీవించాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఏటూరునాగారం : కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే సుభాష్‌కాలనీలోని రామాలయంలో అర్చకులు దబ్బెట శ్రీనివాపా చార్యులు గోదారంగనాథుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గోదా రంగనాథుల విగ్రహాలను పట్టణంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ సారయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీకాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం అనుబంధ రామాలయంలో ఆదివారం అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ, రామాచారి ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ వసంతా మోహన్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, శ్యాంసుందర్ దేవుడా, ఆరెళ్లి సత్యనారాయణగౌడ్, కుంభం పద్మ తదితరులు పాల్గొన్నారు. కాటారం మండలంలోని చిద్నెపల్లి జీపీ పరిధి బొప్పారం శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో వేద పండితులు సముద్రాల రామాచార్యులు, శేషా చార్యుల గోదారంగనాథుల కల్యాణం జరిగింది. కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఊర నంద కిశోర్‌రావు-సుసాన్ రావు, నంద గోపాల్ రావు-జయచైతన్యరావు, చిద్నెపల్లి ఎంపీటీసీ రవీందర్‌రావు, సర్పంచ్ రాజమౌలి తదితరులు పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామస్వామి దేవాలయంలో వేదపండితులు శ్రీమాన్ గోవర్ధన దుర్వాసనాచార్యులు, శ్రీనివాసాచార్యులు కల్యాణాన్ని జరిపించగా, ఎస్సై మచ్చ సాంబమూర్తి-సుచరిత దంపతులు క్రతువును నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకాగా, ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపెల్లి గోవర్ధన్ గౌడ్, లలిత, మార్త రమణయ్య దంపతులు, శ్రీరామ భజనమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏటూరునాగారం మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవి, రంగనాథుల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా వేసిన వేదికపై విగ్రహాలను పెట్టి కల్యాణ తంతును పండితుడు ఎల్లాప్రగడ నాగేశ్వర్‌రావు శర్మ జరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేశ్, ఇర్సవడ్ల భిక్షపతి, తాడూరి దీన బాంధవస్వామి, బాలోజీ బ్రహ్మం, చిత్తుబొత్తుల సదానందం, కనుకుంట్ల సుదర్శన్, కాకులమర్రి భాస్కర్‌రావు, భద్రునాయక్, వీరాచారి, చిదిరాల రామ, పర్వతాల రాంబాబు పాల్గొన్నారు. ములుగు మండలం జంగాలపల్లిలోని వేంకటేశ్వర దేవాలయంలో ఆదివారం గోదాదేవి, రంగనాయకస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు రఘు, శేషాచార్యులు, నృ సింహచారి ఈ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భోగి పండుగ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లను అందజేశారు. సర్పంచ్ అనితారాణి వినయ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు. మంగపేట మండలంలోని వైష్ణవ ఆలయాల్లో గోదాదేవి, రంగనాయక స్వామి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు. అర్చకుడు మధుసూదనాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ పాల్గొన్నారు.

మంగపేట: బోరునర్సాపురంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు మధుసూదనాచార్యులు

గెలుపోటములు సహజం : ఎమ్మెల్యే

రేగొండ, జనవరి 14 : గెలుపోటములను సహజంగా తీసుకొని పట్టుదలతో ముందుకు సాగితే విజయం వరిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గోరికొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్, ముగ్గుల పోటీల్లో విజేతలకు ఆదివారం ఆయన బహుమతులు అందజేశారు. క్రీడలు, ఇతర పోటీల్లో ఫలితం ఏదైనా భాదపడకుండా ముందుకు సాగాలన్నారు. సర్పంచ్ రజిత, నాయకులు గాజర్ల ఐతు, సంపత్‌రావు, నర్స య్య, సాంబయ్య పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

కృష్ణకాలనీ: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని భూపాలపల్లి ఎస్సై సంధ్యారాణి అన్నారు. భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం భూపాలపల్లిలోని కృష్ణకాలనీలో 5వ వార్డు కౌన్సిలర్ ఉడుత సరోజనా రాయమల్లు ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పాల్గొని మాట్లాడుతూ అంతరించిపోతున్న సంప్రదాయాలను భావి తరాలకు గుర్తు చేసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు, పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహకాలు అందజేశారు. కౌన్సిలర్లు శ్రీనివాస్, కురిమిళ్ల రజితా శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఉడుత మహేందర్, మహిళా నాయకులు కడారి మాలతి, పద్మావతి, శ్రీలత పాల్గొన్నారు.

భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ రద్దు

భూపాలపల్లి రూరల్, జనవరి 14 : భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ ప్రస్తుత కమిటీని రద్దు చేస్తూ వ్యవసాయ, సహకార శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. పోలుసాని లక్ష్మీనరసింహారావు చైర్మన్‌గా గల పాలక వర్గాన్ని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త పాలకవర్గం నియామకం జరిగే వరకు వరంగల్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పాలకుర్తి ప్రసాద్‌రావును ఇన్‌చార్జిగా నియమించారు.

రామప్పలో సండే సందడి

రామప్పలో బారులు తీరిన భక్తులు

వెంకటాపూర్, జనవరి 13 : రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు పూజల తర్వాత తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆలయంలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఫొటోలు, సెల్ఫీలు దిగారు. రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.

కాళేశ్వరంలో భక్తుల సందడి

స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

మహదేవపూర్ (కాళేశ్వరం), జనవరి 14 : శ్రీకాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కాళేశ్వరానికి చేరుకొని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలాచరించి అనంతరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం శుభానందదేవి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కలెక్టర్ దంపతుల పూజలు

శ్రీకాళేశ్వర ముక్తీశ్వరుడిని ఆదివారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం పార్వతి అమ్మవారి ఆలయంలో కలెక్టర్ దంపతులకు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, శ్యాంసుందర్, ఆరెళ్లి సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ భవేశ్ మిశ్రా దంపతులకు ఆశీర్వచనం చేస్తున్న ఆలయ అర్చకులు

రామగుండం పోలీస్ కమిషనర్..

కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని రామగుండం పోలీస్ కమిషనర్ రెమో రాజేశ్వరి ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ రావు, చెన్నూరు సీఐ వాసుదేవరావు పాల్గొన్నారు.

జ్వాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా కోడెల నరేశ్

మంగపేట, జనవరి 14 : జ్వాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడిగా కోడెల నరేశ్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఉమా చంద్రశేఖరస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం జ్వాలా యూత్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్ట్ చైర్మన్‌గా కోడెల నరేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధానకార్యదర్శిగా మునిగాల రాకేశ్, వైస్ చైర్మన్లుగా పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, కార్యదర్శులుగా బండపల్లి రవిగౌడ్, ఆత్మ కూరి సతీశ్, కోశాధికారిగా ముప్పారపు రాజు, కొండపర్తి నగేశ్, ప్రచారకార్యదర్శులుగా గగ్గురి మహేశ్, ఎండీ ఇంతియాజ్, మీడియా ఇన్‌చార్జిగా గు